**జోర్డాన్, ఇథియోపియా మరియు ఒమాన్‌కు ప్రధాన మంత్రి పర్యటన (డిసెంబర్ 15 - 18, 2025)**

డిసెంబర్ 11, 2025

గౌరవనీయులైన రాజు అబ్దుల్లా II బిన్ అల్ హుసేన్ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబర్ 15 - 16, 2025 తేదీలలో హాషెమైట్ కింగ్‌డమ్ ఆఫ్ జోర్డాన్‌ను సందర్శిస్తారు. ఈ పర్యటన సమయంలో, ప్రధాన మంత్రి మోదీ గౌరవనీయులైన రాజు అబ్దుల్లా II బిన్ అల్ హుసేన్‌తో భేటీ అయ్యి భారతదేశం మరియు జోర్డాన్ మధ్య సంబంధాల మొత్తం పరిధిని సమీక్షిస్తారు మరియు ప్రాంతీయ సమస్యల పై ఇరువురి దృక్పథాలను పంచుకుంటారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించబడుతున్న ఈ పర్యటన, భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలపరచడానికి, పరస్పర అభివృద్ధి మరియు సమృద్ధి కోసం కొత్త రంగాలలో సహకార అవకాశాలను అన్వేషించడానికి, అలాగే ప్రాంతీయ శాంతి, సమృద్ధి, భద్రత మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించాలన్న మన నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తోంది.

2. తన పర్యటన యొక్క రెండవ దశలో, ఇథియోపియా ప్రధాన మంత్రి, గౌరవనీయులైన డాక్టర్ అబీ అహ్మద్ అలీ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి డిసెంబర్ 16 - 17, 2025 తేదీలలో ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఇథియోపియాకు అధికారిక పర్యటన నిర్వహిస్తారు. ఇథియోపియాకు ఇది ప్రధాన మంత్రి మోదీ  యొక్క మొదటి పర్యటన. ఆయన భారతదేశం - ఇథియోపియా ద్వైపాక్షిక సంబంధాల యొక్క అన్ని అంశాల పై ప్రధాన మంత్రి డాక్టర్ అబీ అహ్మద్ అలీతో  విస్తృత శ్రేణి చర్చలు నిర్వహిస్తారు. గ్లోబల్ సౌత్ భాగస్వాములుగా, స్నేహం మరియు ద్వైపాక్షిక సహకారం యొక్క సన్నిహిత సంబంధాలను మరింత అభివృద్ధి చేయడానికి ఇరు దేశాల భాగస్వామ్య నిబద్ధతను ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుంది.

3. తన పర్యటన యొక్క తుది దశలో, ఒమాన్ రాజు సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి 17 - 18 డిసెంబర్ 2025 తేదీలలో ఒమాన్ సుల్తానేట్‌ను సందర్శిస్తారు. ఇది ఒమాన్‌కు ప్రధాన మంత్రి మోదీ యొక్క రెండవ పర్యటన. భారతదేశం మరియు ఒమాన్ శతాబ్దాల నాటి స్నేహం, వాణిజ్య సంబంధాలు మరియు ప్రజల మధ్య బలమైన సంబంధాల ఆధారంగా అన్ని రంగాలలో సమగ్ర

వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు స్థాపించబడి 70 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ పర్యటన జరగనుంది మరియు డిసెంబర్ 2023 లో గౌరవనీయులైన ఒమాన్ సుల్తాన్ భారతదేశానికి నిర్వహించిన పర్యటనకు కొనసాగింపుగా ఈ పర్యటన నిర్వహించబడుతుంది. ఈ పర్యటన వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, రక్షణ, భద్రత, సాంకేతికత, వ్యవసాయం, సంస్కృతితో సహా ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమగ్రంగా సమీక్షించడానికి మరియు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పై అభిప్రాయాలను పంచుకోవడానికి ఇరు దేశాలకు ఒక అవకాశాన్ని కల్పిస్తుంది.

న్యూఢిల్లీ

డిసెంబర్ 11, 2025